

సూర్య
www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

బుధవారం,24 సెప్టెంబర్ 2025

8 పేజీలు


### ఇక తాడో పేడో - కూటమి తీరుపై

# వైసిపి కస్సు బుస్సు

- పార్టీ శ్రేణులులో ఉత్సాహం నింపే ప్రయత్నం
- సమన్వయకర్తలకు దిశా నిర్దేశం
- నేడు తాడేపల్లిలో పార్టీ నేతలతో మాజీ సీఎం జగన్ కీలక భేటీ



**ఏలూరు,సూర్య ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి, ప్రజా వ్యతిరేక విధానాలపై ఇక ప్రజా క్షేత్రంలో తేల్చుకునే దిశగా తమ శ్రేణులను ఉత్తేజ పరచేందుకు వైసీపీ సమాయత్తం అవుతోంది. ఈమేరకు నియోజకవర్గాల వారీగావారికి దిశనిర్దేశం చేయబోతున్నారు. ఈనెల 24వ తేదీ బుధవారం తాడేపల్లిలో పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ పార్టీ సమన్వయ కర్తలతో భేటీ అవుతున్నారు. ఇకముందు పార్టీ యంత్రాంగం యావత్తు చురుకయిన పాత్ర పోషించేలా మార్గనిర్దేసం చేస్తారని పార్టీ వర్గాల సమాచారం. అధికారం కోల్పోయినా గత ఏడాదిగా పార్టీ శ్రేణులు అది నాయకత్వం పిలుపు ఇచ్చిన ప్రతిసారీ నియోజకవర్గం స్థాయి,జిల్లా స్థాయిలో ఆందోళనలు నిర్వహిస్తోంది.
అయితే బాబు షూరిటి –మోసం గ్యారంటీ నినాదంతో నియోజకవర్గం అంతటా ఇంటింటికి వెళ్లి కూటమి వైఫల్యాలు తీసుకెళ్లాలని 2 నెలలు క్రితమే పార్టీ పిలునిచ్చింది. ప్రతిపక్ష హోదాలో నియోజక వర్గాల్లో హోరేత్తిలా చేయటంమే కాకుండా ప్రజలకు పార్టీ పక్షాన భరోసా ఇవ్వాలని మాజీ సీఎం జగన్ కోరారు. ఉమ్మడి పశ్చిమగోదావరిలో అనేక నియోజకవర్గలలో ఈకార్యక్రమం మొక్కు బడిగా నిర్వహించారు.

**– సమన్వయకర్త లే కీలకం –వైసీపీ ఆది నుంచి**

- తరువాయి 2లో..

## నేడు జరిగే సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జేసీ రాహుల్



పాలకొల్లు,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల24వ తేది బుధవారం పాలకొల్లు రానున్న సందర్భం గా ప్రతిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డితెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించ నున్న ప్రదేశాలను మంగళవారం ఆయన

- తరువాయి 2లో..

## విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో జీవించేలా ప్రోత్సహించాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సమాజంలో విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో జీవించేలా ప్రతీ ఒక్కరూ ప్రోత్సహించాలని జిల్లాకలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. బధిరుల సంకేత భాషా దినోత్సవ వేడుకలు ఏలూరు కలెక్టరెట్‌లోనిగోదావరి సమావేశపు హాలు లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ కేకును కట్ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమా నికి ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాష ఏదైనా భావ వ్యక్తీకరణ ప్రధానమ న్నారు. ప్రపంచంలో ఎన్ని భాషలు ఉన్నప్పటికీ విశ్వవ్యాప్తంగా బధిరులు అందరికీచేతి సౌంజ్ఞలతో(సైగలతో)కూడిన భాష,భావవ్యక్తీకరణ ఉండడం చాలాగొప్ప విషయమన్నారు. బధిరుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు రాష్ట్రప్రభుత్వం పలుకార్యక్రమాలు అమలుచేస్తున్నదన్నారు. వారికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు,

- తరువాయి 2లో..

## సమిత్వ సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**– జిల్లా కలెక్టర్ నాగరాణి హెచ్చరిక**



**పాలకోడేరు,మేజర్‌న్యూస్:** మంగళవారంవిస్సకోడేరుగ్రామ సచివాలయంకార్యాలయాన్ని జిల్లాకలెక్టర్ అకస్మికంగా సందర్శిం చారు. ఈ సందర్భంగా సమిత్వ సర్వేపై ఆరా తీస్తూ రికార్డులను పరిశీలించారు. ఎన్ని పీపీఎంలు ఉన్నాయి,ఇప్పటివరకుఎన్ని మ్యాపింగ్ అయ్యాయి, మ్యాపింగ్ చేసేటప్పుడు ఏ విధానాలను పాటిస్తున్నారని ప్రశ్నించారు. విస్సకోడేరు గ్రామంలో స్వయంగా

- తరువాయి 2లో..

## నేవీ ఆయుధ డిపోపై తప్పుడు ప్రచారాలు చేయొద్దు

- ఇది కేవలం ఆయుధాలను నిల్వ ఉంచే డిపో మాత్రమే : ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** మండలంలోని వంకవారిగూడెం పంచాయతీ పరిధిలో నిర్మాణం కాబోయే నేవీ ఆయుధ డిపోపై తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి దిశగా ఎన్డీఏ ప్రభుత్వం ముందడుగులు వేస్తోందని, ఈ క్రమంలోనే ఆయుధ డిపో ప్రాజెక్ట్ నిర్మాణం కాబోతుందని అయితే ఈనిర్మాణం గిరిజనచట్టాలు గిరిజన మనుగడకువిఘాతం కలిగిస్తుందని కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మొద్దని అన్నారు. డిపో స్థాపనతో గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు

- తరువాయి 2లో..





### నేవీ ఆయుధ డిపో ఏర్పాటులో

## ఏ ఉద్యోగ కల్పన చేస్తారో చెప్పాలి

**– గిరిజనులు,వామపక్ష సంఘాల డిమాండ్**

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టే నేవీఆయుధ కర్మగారంలో గిరిజనులకు ఎటువంటి ఉద్యోగకల్పన చేపడుతా రనేది స్పష్టం చేయకుండా భూములు ఇవ్వాలని కోరడం హాస్యస్పదంగాఉందనివామపక్ష సంఘా లు పేర్కొన్నాయి. మంగళవారం మడకంవారి గూడెం గ్రామంలో నేవీ ఆయుధ డిపో నిర్మాణం పై గిరిజనలు, వామపక్ష సంఘాలు చలో జీలుగు మిల్లి కార్యక్రమం నేపథ్యంలో పోలీస్ చట్టం30, 144సెక్షన్ అమలులో ఉండగా సమావేశాలు నిర్వహించరాదుఅనడంతో పోలీసులకు గిరిజను లకు మధ్య కొద్దిపాటి వాగ్వాదం,తోపులాట జరిగింది. ఈ సందర్భంగా

- తరువాయి 2లో..

## మురికి నీటిలో చిన్నంపేట అంగన్వాడీ కేంద్రం



**చాట్రాయి,మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్నంపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో 2 నెలలుగా కురుస్తున్న భారీ వర్షాలకు మురికినీరు నిలిచింది. దీని ప్రభావంతో పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి

- తరువాయి 2లో..

# ఇక తాడో పేడో - కూటమి తీరుపై వైసిపి కస్సు బుస్సు

మొదటిపేజీ తరువాయి

సమన్వయ కర్తలే కీలకం ఉన్నారు. గత ఎన్నికల ఫలితాలు తరువాత పార్టీ యంత్రాగం వెనుక బడకుండా వీరే దగ్గరుండి శ్రేణులను నడిపారు. ఏలూరులో ఆళ్ళ నాని పార్టీని వీడిన తరువాత ఆ స్థానాన్ని మామిళ్లపల్లి జయప్రకాశ్తో భర్తీ చేసారు. జిల్లాకేంద్రంలో తరచూ కూటమికి వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించెందుకు ఆయన తన వంతుప్ర యత్నం చేస్తున్నారు. చింతలపూడి నియోజకవర్గంలో సమన్వయకర్త విజయరాజు ఒకపక్క కార్యక్రమాలుఅమలుచేస్తున్న మరోవైపు వర్గపోరు ఎదురుకుంటు న్నారు. మాజీ ఎంపీ వర్గీయుల నుంచి ఆయనకు ఆటంకాలు తప్పడం లేదు. ఉంగుటూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పార్టీ కార్యక్రమంలో ఒకింత వెనుక బడిన కూడా తన వెంటే ఉన్న శ్రేణులు లను నడిపించేందుకు శ్రమిస్తున్నారు. పోలవరంలో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాత్రం జిల్లా కేంద్రం ఏలూరు లో జరిగే పార్టీ ఆందోళన లో పాలు పంచుకుం టున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరావు అందరిని సమన్వయపరచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పశ్చిమ గోదావరిలో మాత్రం కొన్ని నియోజకవర్గలలో సమన్వయం తప్పింది. మంత్రి రామానాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకొల్లులో తగినంతగా పార్టీ కార్యక్రమాలు సాగడం లేదు. ఉండి నియోజకవర్గం లోను కొంత వెనుకపడ్డారు. భీమవరం లోను ఇదే పరిస్థితి ఉన్నట్టు పార్టీ భావిస్తోంది. తాడేపల్లి గూడెం లో మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ మాత్రం లోకల్ పాలిటిక్స్లో చురుగ్గా ఉన్నారు. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరావు వివిధ జిల్లా లకు సమన్వయ కర్తగా ఉన్నారు. నరసాపురంలో మాజీ ఎమ్మెల్యే ప్రసాదరాజు వివిధ కార్యక్రమల్లో పాల్గొంటున్నారు.

**- ఏం చేయబోతున్నారు ? -** సాధ్యమైనంత మేర కూటమి వైఫల్యాలు జనం ముందు తీసుకు వెళ్లేలా వైసీపీ సమన్వయ కర్త లకు దిశ నిర్దేశం చేసేందుకు బుధవారం జగన్ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్టు సమాచారం. ఒక వైపు అందరి పని తీరు, నియోజకవర్గలలో నెలకొన్న పరిస్థితులు పై కూడా ఆయన ప్రస్థావించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# వీ ఆయుధ డిపో ఏర్పాటులో ఏ ఉద్యోగ కల్పన చేస్తారో చెప్పాలి

మొదటిపేజీ తరువాయి

గిరిజనులు వామపక్ష సంఘాలు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నేవీ ఆయుధ డిపో కర్మగారంలో ఉద్యోగ ఉపాధి కల్పన జరుగుతుందని అధికారులు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. అసలు ఆ డిపోలో గిరిజనులకు ఎటువంటి ఉద్యోగాలు కల్పిస్తారు ? అనే విషయం ఎక్కడ వెల్లడించలేదని గిరిజనుల్లో ఉన్న భయాన్ని తొలగించకుండా ఉద్యోగాలు వస్తాయి అభివృద్ధి సాధిస్తారంటూ భూములు ఇవ్వాలని కోరడం తగదని అన్నారు. గిరిజన యువతకు ప్రభుత్వం పూర్తి భరోసా అవగాహన కల్పిస్తే ఎటువంటి గొడవలు ఉండవని సూచించారు. నేవీ కర్మగారం నిర్మించడం వలన చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాలకు నష్టం జరిగే ప్రమాదం ఉండడంతో కేంద్ర ప్రభుత్వానికి చెందిన అటవీ ప్రాంతం వేలాది హెక్టార్లలో ఉన్నదని దానిలో ఏర్పాటు చేయాలని వామపక్ష సంఘాలు సూచించాయి. గిరిజనులకు ఎకరం, రెండుఎకరాలుఉన్న భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులకు అన్యాయం చేయొద్దంటూ పోలీసు అధికారులను కోరారు. పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు గిరిజనులకు జరిగే మేలును వివరించి వివాదం లేకుండా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. నేవీ ఆయుధ డిపో నిర్మాణం విషయమై తామంతా మరల చర్చించుకుని సరైన నిర్ణయానికి వస్తామంటూ గిరిజనులు గ్రామంలోకి వెళ్లి సమావేశం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఆదివాసి సంఘాలు ప్రజావామపక్ష సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కేంద్రీయ విద్యాలయం స్థలంలో వృక్షాలకు వేలం

నూజివీడు,మేజర్ న్యూస్ : నూజివీడులోని కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు గుర్తించిన స్థలంలో 25 లక్షల రూపాయలకు పైగా విలువైన వృక్షాలకు ఈనెల 24వ తేదీ ఉదయం 10. 30 ని. ల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న ఒక ప్రకటనలో తెలిపారు. సదరు స్థలంలో 52 టేకు వృక్షాలు, 82 కొబ్బరి చెట్లు, 5 వేప చెట్లు ఉన్నాయని, ఆసక్తి గల వ్యక్తులు వేలంలో పాల్గొనవచ్చున్నారు. వేలంనకు సంబందించిన వివరాలు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరిగిందని, కార్యాలయంలో అడిగి తెలుసుకోవచ్చని సబ్ కలెక్టర్ తెలియజేసారు.

## 30 పడకల హెల్త్ సెంటర్కి స్థలాన్ని పరిశీలించిన టిడిపి నేతలు



ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తూ ఉంటారు. మండల కేంద్రమైన ద్వారకా తిరుమలలో శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ద్వారకాతిరుమల పి హెచ్ సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునిక వసతులతో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా సిహెచ్ సి గా అప్ గ్రేడ్ చేయించారు. దీనిలో భాగంగా త్వరలో నిర్మించబోయే సి హెచ్ సి భవనానికి మంగళవారం ఉదయం స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు, జడ్పిటిసి శామ్యూల్, మాజీ ఎంపీపీ మాజీ జడ్పిటిసి ఏపూరి దాలయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ప్రవీణ్ కుమార్, ఎమ్మార్వో సుబ్బారావు,రెవిన్యూ సిబ్బంది,పాల్గొన్నారు.

# దేవస్థానం వారిచే ఉచిత వైద్య శిబిరం



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: చిన్న వెంకన్న దేవాలయ కార్య నిర్వాహణ అధికారి ఎన్ వి సత్యనారాయణ మూర్తి ఆదేశాల మేరకు స్వామి వారి దేవస్థానం ఉచిత ప్రథమ చికిత్స కేంద్రం డాక్టర్ ఆర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో దేవాలయంలో పనిచేస్తున్న సానిటరీ వర్కర్స్ కు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జంట గోపురాల వద్ద గల ఉచిత ప్రథమ చికిత్స కేంద్రంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడునని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 23వ తేదీ మంగళవారం ఉదయం సుమారు 60 మంది సానిటరీ వర్కర్లు కు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# దేశ అభివృద్ధికి యువత ముందుకు రావాలి



**కైకలూరు, మేజర్ న్యూస్,** దేశ అభివృద్ధి సామాజిక పురోగతి యువత ముందుకు రావాలని కృష్ణ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రాజా పేర్కొన్నారు. స్థానిక వై.వి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సేవా ఫర్వ్ 2025 వికాసిత్ భారత్ 2047 పై కళాశాలలో సాంస్కృతిక క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారని (చరిత్ర) శాకాధిపతి డాక్టర్ ఎం హరి ప్రసాద్ తెలిపారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ రాజా మాట్లాడుతూ భారత దేశ సమగ్రత అభివృద్ధి సామాజిక పురోగతి,సుపరిపాలన సాధించటంలో యువత పాత్ర అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ రాబోయే రెండు దశాబ్దాలు దేశ ఆర్థిక వ్యవస్థను చేరుకునే లక్ష్యంతో స్వావలంబన,సంపన్న అభివృద్ధి పరిపుష్టి లక్ష్యంగా సాగనున్నయన్నారు. కేదరీ మాట్లాడుతూ వికాసి భారత్ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు చిత్రలేఖనం చిత్రాల ప్రదర్శన కథ కథనం పై ఫొటోస్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ శ్రీనివాసరావు, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జేసీ రాహుల్

మొదటిపేజీ తరువాయి

పరిశీలించారు. హెలిపాడ్, కళ్యాణ వేదికవద్ద భద్రత పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంలో ఆర్డిఓ దాసిరాజు, భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తాహసిల్దార్లు వై.దుర్గా కిషోర్, గ్రంధి పవన్, సుందర్ సింగ్, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## సమిత్వ సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

మొదటిపేజీ తరువాయి

ఒక పిపిఎంను పరిశీలించారు. స్వర్ణ పంచాయతీ వెబ్పోర్టర్ను స్వయంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో పన్నులను వసూలు చేస్తున్నారా, పెండింగ్ ఏమైనాఉన్నాయా,డిమాండ్లు ఇస్తున్నారా, వసూలు చేసిన పన్నులను ప్రభుత్వ ఎకౌంట్కు చేస్తున్నారా అని అడిగి ఆన్లైన్లో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విస్సకోడేరు సచివాలయం పరిధిలో సమిత్వ గ్రౌండ్ ట్రూత్నింగ్ పనులు 88శాతం పూర్తయ్యాయని, డిజిటల్ మ్యాపింగ్ 58 శాతం పూర్తయ్యాయని, నూరు శాతం శనివారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. సుమిత్వ సర్వేలో నిర్లక్ష్యం వహించ కుండా తప్పులులేని నివేదికలను రూపొందించాలన్నారు. గ్రామపంచాయతీలో పన్నుల వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంలో జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిపిఓ ఎం.రామ్ నాథ్ రెడ్డి, తహసిల్దార్ ఎన్.విజయలక్ష్మి, ఎంపీడీవో వి.రెడ్డయ్య, ఈఓపిఆర్డి మల్లాది రాంప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ కె.పవన్ కుమార్, గ్రామ సర్పంచ్ బి.శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో జీవించేలా ప్రోత్సహించాలి

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం సంక్షేమ పథకాలు నూరు శాతం అమలు చేస్తున్నద న్నారు. బాదితులకు ఉచితంగా స్మార్ట్ ఫోన్లు అందిస్తున్నార న్నారు. విభిన్న ప్రతిభావంతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సందేశాన్ని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఒకరు సభలో ఉన్న బధిరులకు అర్థమయ్యే సౌంజ్ఞలతో (సైగలతో) తెలియజేసారు. ఈ సందర్భంగా బధిరులను 'ఎలా ఉన్నారు''బాగున్నారా' 'వెల్కమ్'అంటూవారికి అర్థమయ్యే రీతిలో సౌంజ్ఞలతో (సైగలతో) కలెక్టర్ మాట్లాడారు. అందుకు వారు కూడా సౌంజ్ఞలతో సమాధానం చెప్పి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా అర్హులైన బధిరులకు స్మార్ట్ ఫోన్లను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అందించారు. బధిరుల సంక్షేమానికి విశేష సేవలు చేసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను దుశ్శాలువా, మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ సీఈఓ శ్రీహరి,డిఆర్డిఏ పీడీ విజయరాజు, విభిన్న ప్రతిభావం తుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్ కుమార్,సెట్ వెల్ సీఈఓ ప్రభాకర్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

## నేవీ ఆయుధ డిపోపై తప్పుడు ప్రచారాలు చేయొద్దు

మొదటిపేజీ తరువాయి

కలుగుతాయని అన్నారు. గిరిజన ప్రాంతం మొత్తం అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని ప్రజలకు మెరుగైన ఆరోగ్య సదుపాయాలు లభిస్తాయని స్పష్టం చేశారు. ప్రత్యేక పాఠశాలలు, విద్యా వసతులు ఏర్పడతాయని పేర్కొన్నారు. ఇది కేవలం ఆయుధాలను నిల్వ ఉంచే డిపో మాత్రమేనని, ఎటువంటి తయారీ యూనిట్ కాదని ప్రజలు అపోహలకు లోను కాకుండా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి అని ఎమ్మెల్యే బాలరాజు స్పష్టం చేశారు. గతంలో ఈ ప్రాజెక్ట్ వేరే ప్రాంతానికి వెళ్లే పరిస్థితి ఏర్పడగా ఎంపీ పుట్టా మహేష్ కృషితో జీలుగుమిల్లి మండలానికే ఈ ప్రాజెక్టను తీసుకు రావడంలో సఫలమయ్యామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గిరిజనులు ఎటువంటి అపోహలకు లోను కావద్దని చిర్రి బాలరాజు విజ్ఞప్తి చేశారు.

## మురికి నీటిలో చిన్నంపేట అంగన్వాడీ కేంద్రం

మొదటిపేజీ తరువాయి

కొమ్ము ఆనందం ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాన్ని పట్టించుకునే వారు లేరని అన్నారు. అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

# సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** దసరా సందర్భంగా సెలవుల్లో చాలామంది గ్రామంతరాలకు వెళ్లే సమయంలో తమ ఇంటిలోని విలువైన వస్తువులు లాకర్ లో భద్రపరుచుకోవాలని జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర తెలిపారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఆయన మేజర్ న్యూస్ ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను వివరించారు. గృహ యజమానులు తమ ఇంటిలో లేరనే విషయం బయట వారికి తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. న్యూస్ పేపర్ లు,పాల ప్యాకెట్లు వంటివి ఇంటి ముందు వేయించకుండా ముందుగానే జాగ్రత్తలను తీసుకోవాలన్నారు.

**– దసరా ఉత్సవాలను భక్తి భావంతో చేసుకోవాలి –** దసరా నవరాత్రి మహోత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. మండపాల వద్ద అశ్లీల నృత్యాలను,అసాంఘిక కార్యకలాపాలను తావు లేదన్నారు. విపరీతమైన సౌండ్స్ లౌడ్ స్పీకర్లు వినియోగిస్తే చర్యలు తప్పవని డిఎస్పి రవిచంద్ర హెచ్చరించారు. సెలవుల్లో గ్రామంతరాలు వెళ్లే వారే కాకుండా మిగిలిన వారు కూడా ప్రతి ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డిఎస్పి రవిచంద్ర కోరారు. సిసీ కెమెరాల వలన అపరిచితులు, దొంగలుకాని తెలుస్తుందన్నారు.

**– క్రైమ్ రేటు తగ్గింది – రికవరీ పెరిగింది –**
జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్లో 4 మండలాలు ఉన్నాయన్నారు ఈ డివిజన్ పరిధిలో రెండు సర్కిల్స్,6 పోలీస్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. జంగారెడ్డిగూడెం చింతలపూడిలో రెండు పోలీస్ సర్కిల్ కార్యాలయాలు ఉండగా జంగారెడ్డిగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తో సహా చింతలపూడి జంగారెడ్డిగూడెం లక్కవరం ధర్మాజీ గూడెం కామవరపుకోటలలో ఆరు పోలీస్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. అన్ని సర్కిల్స్ పి ఎస్‌లలో సిబ్బంది ఉన్నారన్నారు. సబ్ డివిజన్‌లో గత పరిధి కన్నా క్రైమ్ రేటు తగ్గిందాన్ని తెలిపారు. అదేవిధంగా రికవరీ శాతం కూడా గణనీయంగా పెరిగిందని వివరించారు. నేరాల అదుపునకు ప్రమాదాలు నివారణకు ట్రాఫిక్ నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టమని డి ఎస్ పి రవి చంద్ర తెలిపారు.

---

# గజలక్ష్మిగా వాసవి మాత



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో వాసవి మాత గజలక్ష్మి అమ్మవారిగా విశేషాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ మూర్తిగా సంతాన లక్ష్మిగా పూజలు అందుకుంటున్నారు. ఈరోజు శ్రీలక్ష్మి గణపతి స్వామి వారికి అభిషేకములు లక్ష గరిక పూజ,మోదక నివేదన తీర్థ ప్రసాద వినియోగం లలిత పారాయణం కుంకుమార్చనలు నిర్వహించారు. సాయంత్రం లలితా పారాయణంతో పాటు మూల మంత్రహోమములు అష్ట ద్రవ్యములతో హోమములు కమల రుద్ర మన్యు కార్యక్రమాలు నిర్వహించారు. స్వాతి,విశాఖ,అనురాధ నక్షత్రములకు నక్షత్ర జప అష్టోత్తర శతకమల హోమములు సాయంత్రం విశేష పూజలు నిర్వహించి నీరాజనం మంత్రపుష్పం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు అధ్యక్షులు కొర్లేపర శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి నున్న బాలత్రిపుర సుందర రావు, కోశాధికారి భోగవిల్లి రమేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వబిలిశెట్టి నటరాజు, ఆలయ కార్యదర్శులు ఆలపాటి సత్యనారాయణ, ఆలపాటి కృష్ణకుమార్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ సమాఖ్య వైస్ ప్రెసిడెంట్‌గా రామచంద్ర రావు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన కుకునూరి రామచంద్రరావు ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ సమాఖ్య వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా మంగళవారం జంగారెడ్డిగూడెం బాపూజీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మానం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు కే కోటేశ్వరరావు అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాధాకృష్ణ ఇంటి వద్ద సమావేశం జరిగింది.

సమావేశంలో పలువురు మాట్లాడుతూ రామచంద్రరావు మండల,జిల్లా ప్రెసిడెంట్‌గా, ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాధాకృష్ణ,సెక్రటరీ పీవీ రెడ్డి,చామర్తి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

---

# వైసిపి హయంలో కంటే కూటమి ప్రభుత్వంలోనే అప్పులు ఎక్కువ

**– వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** 2019–2024లలో గల ఐదు సంవత్సరాలలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం చేసిన అప్పు 3,70,897 కోట్లు రూపాయలు మాత్రమే. కూటమి ప్రభుత్వ హయాం 14 నెలల్లో 3,70,897 కోట్లు పథకాలు రూపంలో నేరుగా డిపిటి ద్వారా లబ్ది దారుల అకౌంట్ లలో వేసింది. 2,54,894 కోట్లు అయితే,వెల్ ఫేర్ పథకాలకు 1,70,873 కోట్లు ఖర్చు చేయడం జరిగిందనీ వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జో గాడ ఎద్దేవా చేశారు.గత ఐదు సంవత్సరాల కాలంలో రెండు సంవత్సరాలు కరోనా కష్ట కాలంలో కూడా రాష్ట్ర ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధతో కరోనా మన దరి చేరకుండా చేసిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని,అంతే కాకుండా ఐదు సంవత్సరాలలో పేద విద్యార్థులు వైద్య చదువులు చదివేందుకే ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తలపెట్టడమే కాకుండా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఎన్నో ప్రజా ప్రయోజనాలు శాశ్వత ప్రభుత్వ ప్రాజెక్టులు గల కట్టడాలను నిర్మించారు. ఆ కట్టడాలన్నీ కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నాయి.చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పాడిన కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చి 15 నెలలోనే రూ.2 లక్షల10 వేలు కోట్లు అప్పులు చేసారు. ఈ అప్పులతో ఇంతవరకు రాష్ట్రంలో ఏ అభివృద్ధి కనిపించడం లేదని అన్నారు.

## రైలు నుండి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి



**పెదపాడు/గన్నవరం,మేజర్‌న్యూస్ :** గుర్తుతెలియని వ్యక్తి రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారి ఇప్పడి మృతి చెందాడు. ఈ ఘటన రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని గన్నవరం సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. మృతుడు 40 నుండి 45 సంవత్సరాల వయసు కలిగి ఉంటాడని,ఐదు అడుగుల ఎత్తు గుండ్రటి మొహం కలిగి ఉన్నాడని రైల్వే పోలీసులు తెలిపారు.రైల్వే హెచ్‌సి శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఏలూరు సర్వ జన ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## వాసవి అమ్మవారి మాల ధారణలో వాసవి భక్తులు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన పీఠం వద్ద మంగళవారం పలువురు వాసవి భక్తులు వాసవి అమ్మవారి మాల ధారణ చేశారు.

## టుబాకో బోర్డు వేలం కేంద్రానికి క్షేత్ర పర్యటన చేసిన విద్యార్థులు



జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్: స్థానిక సి.ఎస్.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అర్థశాస్త్రం విభాగంలోని వారు ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో స్థానిక టుబాకో బోర్డులోని పొగాకు వేలం కేంద్రాలను సందర్శించారు. ఆక్షన్ సూపరిటెండెంట్ సురేంద్ర,ప్రశాంత్ (ఎస్.జి.ఓ) పొగాకు పంట కొనుగోళ్లు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:**ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆదేశాల ప్రకారం మంగళవారం స్థానిక పేరంపేట రోడ్ లోని ప్రజాఆరోగ్య కేంద్రం వద్ద స్వస్థ నారి – సశక్తి అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరం జరిగింది. శిబిరాన్ని పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ ప్రారంభించారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్రరాజు, తెలగారపు జ్యోతి, వలవల తాతాజీ, బిజెపి నాయకులు కొప్పాక శ్రీనివాసరావు కలసి మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పౌష్టిక ఆహారం ఫుడ్ స్టాల్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే వెంకటరమణ, నాయకులు గుమ్మడి ప్రసాద్, కరణం రాంబాబు, గెడా సుబ్రహ్మణ్యం, తెలగారపు ఆనంద్,అంగన్వాడి, పీహెచ్‌సిలు సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరికి నివాళులు

**- పేదలకు ప్రభుత్వమే ఇల్లు కట్టించాలి - జిల్లా కార్యదర్శి గోపాలన్**



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** ఇంటి స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి ఇల్లు నిర్మించాలని జిల్లా కార్యదర్శి జెఎన్వి గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారంస్థానిక మీరా భవనంలో సిపిఎం పార్టీ అఖిలభారత మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసభకు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. అనంతరం గోపాలన్ మాట్లాడుతూ ఈదేశంలో కుల,వర్గ రహిత సమాజం ఏర్పడాలంటే అది సోషలిజం ద్వారానే జరుగుతుందని అట్లాంటి సోషలిజం కమ్యూనిస్టు సిద్ధాంతం ద్వారానే సాధ్యం అవుతుందని తన నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాన్ని ప్రజల కోసం త్యాగం చేసిన అమర జీవి ఏచూరి అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు ప్రజల కోసం ఆదర్శంగా జీవించిన అమరజీవి సీతారాం ఏచూరి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇల్లు ఇంటి స్థలం లేని పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు స్థలం కేటాయించి ఇల్లు నిర్మిస్తామన్న వాగ్దానాన్ని విస్మరిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దరాజు, మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్, మండల కమిటీ సభ్యులు తెలగంశెటి సత్యనారాయణ, కడలి రవి, గుబ్బల చిన్ని, పట్టణ కమిటీ సభ్యులు నోములకొండ, బుడిద జోగేశ్వరరావు ,జి అజాద్, మల్లుగుంట నాగలక్ష్మి, కొరడా బద్రి, పులపర్తి సత్యనారాయణ, మల్నీడి సురేష్ ,వేణుగేటి కొండలమ్మ తదితరులు పాల్గొన్నారు,

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకుందాం

**- సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న**



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను ప్రారంభిస్తే , ఆ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, ప్రభుత్వమే వైద్య విద్యను అందించాలని కోరుతూ,మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి గోపాలన్ అధ్యక్షతన,పాలకొల్లు మండలం,ఛలో దగ్గులూరు మెడికల్ కాలేజీ పిలుపునివ్వడం జరిగింది. పిలుపులో భాగంగా అన్ని ప్రజా సంఘాలతో నిరసన కార్యక్రమం మంగళవారం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెంద్ర వీరన్న మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేయడం సరికాదని కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాల ప్రైవేటు కరణం చేస్తే పేద ప్రజలు నష్టపోతారని, ప్రభుత్వం పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేయాలని, పిపిపి విదానాన్ని వెనక్కి తీసుకుని ప్రభుత్వమే కొనసాగింప చేయాలని పెంద్ర వీరన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు వైద్య విద్యాసంఘాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఇంకా సిఐటియు మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పుట్టినరోజు వారోత్సవాలలో భాగంగా ఉచిత వైద్య శిబిరం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ 75వ పుట్టినరోజు పురస్కరించుకుని తాడేపల్లిగూడెం రూరల్ మండలం కొమ్ముగూడెం గ్రామములో బిజెపి రూరల్ మండల అధ్యక్షులు సమయమంతుల కాశీ ఆధ్వర్యములో చైతన్య హాస్పిటల్ వారి సౌజన్యముతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీదేవి, మాజీ అధ్యక్షుడు నార్ని తాతాజీ, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ, రాష్ట్ర కార్యదర్శి ఆదిలక్ష్మి, మీడియా కన్వీనర్ మండల బిజెపి ఇంచార్జి నరిసే సోమేశ్వరరావు హాజరై వారు మాట్లాడుతూ భారతదేశ ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని కొనియాడారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, సింగం జగన్, గట్టిం మాణిక్యాలరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఇచ్చిన స్థలంలో నిలువ నీడకు కన్నీటి గోడు

**- ప్రభుత్వం ఆదుకోవాలని శిథిల గృహంలో వృద్ధురాలి వేడుకోలు**



**ఉండి ,మేజర్ న్యూస్ :** ఉండి మండలం ఎన్ ఆర్ పి అగ్రహారం బీసీ కాలనీలో నివసిస్తున్న షేక్ అమ్మాజీ అనే వృద్ధురాలు దయనీయమైన పరిస్థితులలో జీవనం సాగిస్తోంది. 4 దశాబ్దాల క్రితం ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలంలో నిర్మించుకున్న రేకుల షెడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో, నిలువ నీడ కరువై నిత్యం భయంతో బతుకుతోంది. తనకు ప్రభుత్వం ఓ సురక్షితమైన గృహాన్ని నిర్మించి ఆదుకోవాలని ఆమె కన్నీటితో వేడుకుంటోంది. వివరాల్లోకి వెళితే, 1983లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. ఈ పథకంలో భాగంగా షేక్ అమ్మాజీ భర్త అయిన దివంగత షేక్ మదీనా పేరు మీద ఎన్ ఆర్ పి అగ్రహారం బీసీ కాలనీలో ఇంటి స్థలం కేటాయించారు. అప్పట్లో ఆ స్థలంలో ఓ రేకుల షెడ్డు నిర్మించుకుని వారి కుటుంబం జీవనం ప్రారంభించింది. భర్త మరణం తర్వాత ఆమె జీవితంలో కష్టాలు మొదలయ్యాయి. గడిచిన 30 ఏళ్లలో ఈ రేకుల షెడ్డు పూర్తిగా శిథిలమైంది. చుట్టూ సరైన గోడలు లేక, తడికలతో నిర్మించిన నిర్మాణం కావడంతో వర్షానికి,ఎండకు పాడైపోయింది. కాలక్రమేణా చుట్టుపక్కల కొత్త భవనాలు నిర్మించడంతో వీరి ఇల్లు లోతట్టు ప్రాంతంగా మారింది.దీంతో చిన్నపాటి వర్షం కురిసినా నీరంతా ఇంట్లోకి చేరి, పాములు, విష కీటకాలు వస్తున్నాయని, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతకాల్సి వస్తోందని అమ్మాజీ తన ఆవేదనను వెళ్లగక్కింది.ఇంటిని బాగు చేయించు కోవడానికి తన వద్ద ఆర్థిక స్థోమత లేదని ఆమె పేర్కొంది. ప్రభుత్వం నుండి వస్తున్న పింఛను డబ్బులు, తనకు ఉన్న బీపీ, షుగర్ వ్యాధులకు మందులకే సరిపోతున్నాయని చెప్పింది. రేషన్ బియ్యంతోనే పూట గడుపుతున్నానని,తనకు ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇవ్వాలని వేడుకొంది.

## ఎల్ బి చర్లలో ధాన్యం సేకరణ పై సదస్సు



**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని చామకూరి పాలెం ఎల్బీచర్ల రైతు సేవ కేంద్ర పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం ధాన్యం సేకరణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జ్యోషిల మాట్లాడుతూ కనీస మద్దతు ధర , ఈ పంట లో రైతుల నమోదు గురించి దళారులు, మధ్యవర్తులను ఎట్ట పరిస్థితులు సంప్రదించవద్దని అలాగే వాట్సాప్ షెడ్యూల్ ద్వారా షెడ్యూల్ చేసుకోవచ్చునని,గోని సంచులు కూలీల ప్రమాణం గురించి, వాహనాలకు జిపిఎస్ పరికరాలు జత చేసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నచో జిల్లా కంట్రోల్ రూమ్ నకు 8121676653 టోల్ ఫ్రీ చేయవచ్చునని తెలిపారు.ఫ్ టీ ఓ జనరేట్ చేసిన 48 గంటల్లో చెల్లింపులు విడుదల చేయబడతాయని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బిచర్ల సొసైటీ చైర్మన్ గుబ్బల వీరస్వామి,కటకంశెట్టి వీర రాఘవులు , కటకంశెట్టి సంజీవరావు, కటకంశెట్టి నరసింహమూర్తి, కటకంశెట్టి వెంకట సుధాకర్ వెంకట సుబాకర్, కునపరెడ్డి నారాయణరావు,బద్రి మల్లికార్జున రావు, కటకంశెట్టి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సమస్యలపై నివేదిక తయారు చేయండి

**- కమిషనర్‌కు మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ 'కొల్లు 'సూచన**



**విజయవాడ/నరసాపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి కావలసిన అవసరాలు తదితర విషయాలపై నివేదిక తయారు చేయాలని ఆంధ్రప్రదేశ్ మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు ఆ శాఖ కమిషనర్ రామ శంకర్ నాయక్‌ని కోరారు. మంగళవారం విజయవాడలోని మత్స్యశాఖ కార్యాలయంలో కమిషనర్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మత్స్య సంపద నశించిపోతున్న విధానం,మత్స్యకారుల్లో పెరిగిపోతున్న వలసలు,వీటిపై నిపుణుల కమిటీ వేసిసమగ్ర సర్వే చేయించి మత్స్యకారులను ఆదుకునేవిధంగా రిపోర్ట్ తయారుచేసి ఇవ్వాల్సిందిగా కోరారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తాను పర్యటించానని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యల నివేదిక తయారు చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మత్స్యకారులను ఆదుకుని తగిన పనిముట్లు మంజూరు చేసి మత్స్యకారులను ఆర్థికంగా ఆదు కొనేవిధంగా రిపోర్టును తయారుచేసి ఇవ్వాల్సిందిగా కోరారు. ముఖ్యంగా వెనకబడిన నరసాపురం నియోజకవర్గంలో ఎక్కువ నిధులు మంజూరు చేసి రాష్ట్ర మత్స్యకారులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది అన్నారు. ఈ సందర్భంగా రాతపూర్వకంగా మత్స్య శాఖ కమిషనర్‌కు వినతి పత్రాన్ని పెద్దిరాజు అందజేశారు.

## ఎంబర్ మన్నారు స్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** దసరా మహోత్సవాలు శ్రీ ఆదికేశవ ఎంబరు మానార్ దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరుగుచున్నవి. మంగళవారం ఈ మహోత్సవాల సందర్భముగా అమ్మవారికి తిరుమంజన మహోత్సవం ఘనంగా నిర్వహించారు.భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి, అమ్మవారి తిరుమలరంగులలో తిరుమంజనాన్ని దర్శించి, కృపానుగ్రహాలు పొందవలసిందిగా దేవస్థానం పాలకవర్గంకోరింది.

# చిన్నపుల్లేరులో కలుషితమవుతున్న మంచినీటి చెరువు



**- గ్రామస్తుల ఆందోళన - వార్డు సభ్యుడు,సర్పంచ్ భర్త కారణమని ఆరోపణలు**

**ఉండి,మేజర్ న్యూస్:** ఉండి మండలం చిన్నపుల్లేరు గ్రామంలో ప్రజారోగ్యం ప్రమాదంలో పడేవిధంగా ఉందని గ్రామంలోని మంచినీటి చెరువులోకి సర్పంచ్ ఇంటి దగ్గర నుండే కాకుండా మరి కొంతమంది ఇళ్ళ నుండి మురుగునీరు నేరుగా గ్రామంలోని మంచినీటి చెరువులో కలుస్తుండటంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కలుషితమైన నీటిని తాగి అనారోగ్యం పాలవుతున్నామని, అధికారులు తక్షణమే స్పందించాలని వారు కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే గ్రామంలోని సుమారు 10 ఇళ్లకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. దీంతో ఆయా ఇళ్లలోని వాడకం నీటిని, మురుగును ఇంటికి దగ్గరలో ఉన్న పంట బోదెలోకి వదిలేస్తున్నారు. ఈ పంట బోదె నేరుగా గ్రామ మంచినీటి చెరువులోకి కలవడం వల్ల చెరువు నీరంతా కలుషితమవుతోంది. ఇదే నీటిని గ్రామస్తులు తాగునీటి అవసరాలకు వినియోగించాల్సి వస్తుండటంతో పలువురు అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించవలసిన సర్పంచ్ ఇంటినుండే మురుగునీరు డ్రైనేజీ రావడం జరుగుతుందని గ్రామస్తులంతా సర్పంచ్ భర్తను నిలదీయగా ఇది పూర్వం నుండి వస్తుందని ఇప్పుడు నేనేం చేయలేనని ఆయన చెబుతున్నారు ఇది ఎంతవరకు సమంజసమని తాము అడగగా మీకు చేతనైంది చేసుకోండి అంటూ ఆయన మాట్లాడడం సరైనది కాదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు "గ్రామంలో రూ.10 లక్షలతో ఆర్వో ప్లాంట్ నిర్మించారు, ప్రస్తుతం రఘురామకృష్ణంరాజు ఆదేశాలతో మైక్రో వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేస్తున్నారని కలుషిత నీరు చెరువులో కలిస్తే ఎన్ని ఫిల్టర్లు పెట్టినా కానీ ఉపయోగం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు ఈ కలుషిత నీటిని మేము ఎలా తాగాలి అని వారు అంటున్నారు ఇకనైనా అధికారులు పట్టించు కోకపోవడంతో రోగాల బారిన పడుతున్నాం'అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ఉండి ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు దృష్టికి తీసుకువెళ్తామని ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి, మంచినీటి చెరువును కాపాడాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధరాజు శ్రీనివాసరాజు( గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు) గుడ్ల బలరాముడు, తానింకి శివరామకృష్ణ, గోడి సుధాకర్, ముగ్గళ్ళ సామేలు, భలే మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# యనమదుర్రు వంతెనలపై 3 చోట్ల అప్రోచ్ రోడ్లు వేయాలి



**- అసెంబ్లీ సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం - యనమదుర్రు డ్రెయిన్ వంతెనపై 14 ఏళ్ల క్రితం 3 బ్రిడ్జిలను నిర్మాణం చేయడం జరిగిందని, వారికి అప్రోచ్ రోడ్లు వేయాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కోరారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్రోచ్ రోడ్ల విషయంపై ఇప్పటికే నాలుగుసార్లు మంత్రి దృష్టికి తీసుకుని రావడం జరిగిందని, ముఖ్యమంత్రి దృష్టికి కూడా తెలియజేశానని, వంతెనలకు అప్రోచ్ రోడ్లు వేస్తే ట్రాఫిక్ సమస్య తీరుతుందని అన్నారు. ఇప్పటికి అప్రోచ్ రోడ్లు లేక వంతెనలు నిరుపయోగం ఉన్నాయని, వాటిని పూర్తి చేస్తే భీమవరంలో ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ సమస్యను పరిష్కరించవచ్చునని అన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే పనులు పూర్తి చేయాలని కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కు.ని. శస్త్రచికిత్సలు : డా డి. సుప్రజ



**పోడూరు, మేజర్ న్యూస్ :** పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కుటుంబ నియత్రణ శస్త్రచికిత్సలు డా డి. సుప్రజ నిర్వహించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 6 గురు మహిళలు కు శస్త్రచికిత్సలు చేసామని తెలిపారు, ఈ సందర్భంగా సుప్రజ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ పద్ధతులు లో స్త్రీలు కు ట్యూబెక్టమీ ఆపరేషన్ లు పురుషులు కు వాసెక్టమీ ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నామని పురుషులు కు కుట్టు కోత లేని నవీకరణ శస్త్రచికిత్స చేస్తున్నామని మండలం లో ప్రజలుకు వైద్య సేవలు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు, తాత్కాలిక కుటుంబనియంత్రణ పద్ధతులు కూడా అర్హులైన దంపతులు కు నిరోధ్, మలయా ఎన్ (ఓ పీసీ) ఛాయ పిల్స్ అంత్రా ఇంజెక్షన్స్ కాపర్ టీ ( ఐయుడి) అందుబాటులో ఉన్నాయని తెలిపారు, శస్త్రచికిత్స లు లో రెండోవ వైద్యాధికారి డా. శ్రీ వాసవి, ఎస్.మీరమ్మ పి హెచ్ ఎన్, సిహెచ్. పద్మ హెచ్ వి, పాల్గొన్నారు. డా వి. ప్రసాద్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పర్యవేక్షించారు.

## జనసేన ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసరాలు పంపిణి



**ఆచంట,మేజర్ న్యూస్ :** వల్లూరు గ్రామంలో జనసేన ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఉమ్మడి పగో జిల్లా సెక్రటరీ చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గత నెల 22 వతారీకు పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా వల్లూరు గ్రామ జనసైనికులు జనసేన పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న పేదలకు ప్రతీ నెల కొంతమంది కి సహాయం చేయాలనే ఆలోచనతో నిత్యావసర సరుకులు పంపిణి చేయడం జరుగుతుంది అని అందులో భాగంగా ఈ నెల కోమాటివారి పాలెంలో ఇద్దరికీ, గెద్దాడ వారి పాలెంలో ముగ్గురికి, కాసాని వారి పాలెంలో ఇద్దరికీ నిత్యావసర సరుకులు పంపిణి చేయడం జరిగిందని అన్నారు.జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కడిమి ఉమా మహేశ్వరస్వామి, సొసైటీ అధ్యక్షులు తోట ఆదినారాయణ,మండల కార్యదర్శులు కాపవరపు రామకృష్ణ, పంపన శ్రీనివాస్, గ్రామ ప్రధాన కార్యదర్శి దివి సాయిబాబు, తోట సాయిబాబా, తాళం రమేష్, గూడవల్లి సురేష్, పెచ్చేట్టి శ్రీనివాస్, మొదలగువారు పాల్గొన్నారు.

# బ్యాంకు లో ఇంటర్న్ షిప్ చేస్తున్న గూట్లపాడు హై స్కూల్ విద్యార్థులు




**భీమవరం,మేజర్ న్యూస్:** విద్యార్థులకు జీవితంలో ఇంటర్న్ షిప్ ఎంతగానో ఉపయోగపడుతుందని యూనియన్ బ్యాంక్ మేనేజర్ (గొల్లవానితిప్ప బ్రాంచ్) కె. దివ్య తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు వృత్తి నైపుణ్యత విద్యలో భాగంగా బి.ఫ్.ఎస్.ఐ ట్రేడ్ తరుపున పీఎం కింద సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఇంటర్న్ షిప్ శిక్షణ ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా విద్యార్థులు ఈ నెల 22 నా ప్రారంభమైన ఈ ఆచరణాత్మక శిక్షణ, అక్టోబర్ 1 వరకు ఆచరణాత్మక శిక్షణలోనే విద్యార్థులు ఉంటారు. బ్యాంకులో జరిగే అన్ని కార్యకలాపాలను బ్యాంకు ఆఫీసర్లు ద్వారా శిక్షణ పొంది, కస్టమర్లకు బ్యాంకు సేవలను విద్యార్థులు అందిస్తారు. దీని ద్వారా విద్యార్థులలో వృత్తి నైపుణ్యత మెలుకువలు వృద్ధి చెందడానికి ఇంటర్న్ షిప్ అనేది ప్రధాన భూమిక పోషిస్తున్నదని గూట్లపాడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్. సత్యవాణి తెలిపారు. ఇంటర్న్ షిప్ 10 రోజులు ఒకేషనల్ ట్రైనర్ కె.కుమార్ ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు.

# గాయత్రిదేవిగా వాసవిమాత



**పెనుగొండ, మేజర్ న్యూస్:** పెనుగొండ వాసవి శాంతి ధామ్ క్షేత్రంలో వాసవి అమ్మవారు గాయత్రీ దేవిగా భక్తులకు దర్శన మిచ్చింది. ఆలయ ప్రధాన అర్చకులు శిష్ట శేషగిరి మణికంఠ శర్మ అమ్మవారిని పంచ ముఖాలతో, పది కళ్లతో, భూమి, ఆకాశం, సృష్టిని సూచించే రంగుల కిరీటంతో, ముక్తా, హేమ, నీల, విద్రుమ, ధవళ వర్ణాలతో సర్వాంగ సుందరంగా అలంకరణ చేశారు. ఈ సందర్భంగా మణికంఠ శర్మ మాట్లాడుతూ గాయత్రీ ఉపాసన ద్వారా బుద్ధి వికసిస్తుంది. ప్రాతస్సంధ్యలో గాయత్రిగా, మధ్యాహ్న సంధ్యలో సావిత్రిగా, సాయం సంధ్యలో సరస్వతిగా ఉపాసకులు ధ్యానిస్తారు. ఈ తల్లి ఉపాసన ద్వారా అనంతమైన మంత్రశక్తి కలుగుతుంది. సకల దురిత ఉపద్రవాలూ తొలగుతాయి. బ్రహ్మజ్ఞానం సిద్ధిస్తుంది. గాయత్రీ మంత్ర పారాయణ వేదపారాయణం చేసిన ఫలితాన్ని ఇస్తుందన్నారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# త్రాగు నీటి చెరువుల పూడిక తీయాలి : కూనపరెడ్డి



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని తాగునీటి చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టాలని, తద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని యర్రంశెట్టి వారి పాలెం పంచాయతీ మాజీ సర్పంచ్ కూనపు రెడ్డి వీర విజయ రంగారావు కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ కు ప్రధాన సమస్యపై వినతిపత్రాన్ని అమరావతి అసెంబ్లీకి రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించినట్లు కూనపరెడ్డి తెలిపారు. మరొక కాపీని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయానికి అందజేశారు. ప్రధానంగా విజ్వేశ్వరం నుండి నిడదవోలు మీదుగా నరసాపురం ప్రవహించే ఈ కాలువ వెంబడి విష పదార్థాలతో కూడిన నీరు ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా వాటిల్లిందని తద్వారా ప్రజలు కిడ్నీ ,క్యాన్సర్,లివర్ తదితర అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కాలువ వెంబడి ఉన్న ప్రధాన మంచినీటి చెరువులు అయిన నర్సాపురం పట్టణంలోని ఒకటో వార్డులో ప్రధాన చెరువు తో పాటు లక్ష్మణేశ్వరం, రుస్తుంభాధ,తూర్పు తాళ్ళు, కేపీ పాలెం, మొగల్తూర్,కాళీపట్నం తదితర గ్రామాలకు ఈ నీరు సరాపరా అవుతుందని,ఈ చెరువులతో పాటు, ప్రధానంగా విజ్జేశ్వరం నుండి నర్సాపురం వరకు ప్రవహించే ఈ కాలువ పూడికతీత పనులు చేపట్టేలా అసెంబ్లీ సమావేశంలో ప్రధాన అంశంగా చర్చించాలని సంబంధిత మంత్రిప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించాలని ఆయన కోరారు.

# మహిళలు,పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి




**– అంగన్వాడీలో పిల్లల ప్రవేశాలపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్**

**భీమవరం,మేజర్ న్యూస్:** కలెక్టరేట్ పీజీ ఆర్ఎస్ సమావేశ మందిరంలో మంగళవారం మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ప్రగతిపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులతో టేక్ హోమ్ రేషన్, బాలామృతం, ప్రీస్కూల్ హాజరు, బాల్య వివాహాలు, గర్భిణీ స్త్రీల, బాలింతల, పిల్లల ఆరోగ్య అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు అందుతున్న పౌష్టికాహారం తింటున్నారా లేదా పరిశీలించి గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ఎప్పటికప్పుడు అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. బాలామృతం పథకం ద్వారా ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల వయస్సు పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా తింటున్నారా లేదా పరిశీలించాలన్నారు. పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్చే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆటపాటల ద్వారా అందిస్తున్న విద్య, పౌష్టికాహారం, ఆరోగ్యంపై తీసుకొని శ్రద్ధ వంటి అంశాలపై తల్లిద ండ్రులకు వివరించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమయపాలన పాటించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు.తల్లి లేదా తండ్రి, తల్లిదండ్రులు ఇద్దరూ లేనివారు ఉపాధి నిమిత్తం ఇతర దేశాలలో వున్న వారి పిల్లలు ఇతరుల సంరక్షణలో ఉంటారని, ఆయా ప్రాంతాలలో ఆడపిల్లలు లైంగిక వేధింపులకు గురయ్యే ప్రమాదం ఉంటుందని, అటువంటి వారిని గుర్తించి వారికి రక్షణ కల్పించవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా బాల్యవివాహాలు నమోదు కాకూడదన్నారు. టీనేజ్లో గర్భం దాల్చడం వల్ల కలిగే దుష్పరిణామాలపై దంపతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 18 సంవత్సరాల లోపు పోస్టర్ కేర్ పిల్లలు ఎంతమంది ఉన్నారో గుర్తించి డేటా సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి, నోడల్ అధికారి పి.విజయలక్ష్మి, ఈవో సుజాత, సిడిపిఓలు వి.వాణి విజయరత్నం, టిఎల్ లక్ష్మీకాంతం, యు.ఊర్మిళ, ఎం.ఉమ, ఏ.కృష్ణకుమారి, టి.ఎల్.సరస్వతి,ఎం శ్రీలక్ష్మి, సూపర్వైజర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే కుటుంబ బలం : డా.మంజులా దేవి



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండలపరిధి వట్టిగుడిపాడు గ్రామంలో బుధవారం స్వస్థ నారి–సశక్త్ పరివార్ కార్యక్రమం సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ యలమర్తి కిరణ్మయి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మంజులాదేవి మాట్లాడుతూ ఇంటి మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని, ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధులను ముందస్తు పరీక్షల ద్వారా గుర్తించడం అత్యంత అవసరమని, మహిళా ఆరోగ్యాన్ని కాపాడేందుకు దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన స్వస్థ్ నారి–సశక్త్ పరివార్ కార్యక్రమం ఒక గొప్ప ప్రయత్నమని అన్నారు. గ్రామాలకు వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 104 వాహన సేవలను ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యమంలో టీడీపీ నాయకులు చింతపట్ల చక్రధరావు , పిన్ని బోయిన చింతారావు, ఎ.గంగరాజు, ఎ.లక్ష్మీనారాయణ, సిబ్బంది, ఆశావర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య శిబిరం విజయవంతం



వేలేరుపాడు, మేజర్ న్యూస్ : మండలంలోని రేపాక గొమ్ము 2 సచివాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రభుత్వ వైద్య శిబిరం విజయవంతమైంది. స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. 104 సంచార చికిత్స సేవలు సైతం అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. పోషక ఆహారం,ఆరోగ్య సంక్షేమ పథకాలు,కిషోర బాల బాలికల ఆరోగ్య అవగాహన, గర్భిణీల పరీక్షలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

ఈసీజీ పరీక్షలు జరిపి బాధిత రోగులు తీసు కోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. ఈ శిబిరంలో సర్పంచ్ సోడే వెంకమ్మ,డాక్టర్ షేక్ అఖీబ్,వైద్యురాలు మౌనిక,సీహెచ్ఓ మురళీకృష్ణ, డీయం విజయ బాబు,డివిజన్ ఓఈ లంక హరీష్,డిఇఓ మట్టా విజయ్, ఏఎన్ యం మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హేలాపురి లయన్స్ డైరెక్టర్ సుభాష్ బాబు జన్మదిన వేడుకలు







**ఏలూరు,మేజర్ న్యూస్ :** లయన్స్ జిల్లా 316జి, ఏలూరు హేలాపురి లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ పర్వతనేని సుభాష్ బాబు జన్మదినోత్సవ వేడుకలు పురస్కరించుకుని "వన్ డిస్ట్రిక్ట్ – వన్ యాక్టివిటీ" అనే నూతన కార్యక్రమం రూపొందించి మంగళవారం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో 1లక్ష రూపాయల విలువ కలిగిన 10వేల నోట్ పుస్తకాలను పేద విద్యార్థులకు అందచేయనున్నారు. క్లబ్ అధ్యక్షులు బి.వి.వి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అతిధులుగా జిల్లా గవర్నర్ ఎన్.వి.వి.ఎస్.పాపారావు నాయుడు,మల్టిపుల్ కౌన్సిల్ నాయుకులు డా.వి.కె.పంకజాక్షన్, కాకరాల వేణుబాబు,ప్రథమ, ద్వితీయ ఉప గవర్నర్లు డా.డి. సుబ్బారావు,ఆర్.వి.ఎస్. సూర్యనారాయణ రాజు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు కె.వి.కిషోర్ కుమార్,వి.మురళి మోహనరావు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలకు పైగా లయనిజంలో అంచలంచలుగా ఎదుగుతూ ఆయా పదవులకు వన్నె తెస్తూ విశేష సేవలు అందిస్తూ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా ఎదగి మన రాష్ట్ర లయనిజంకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చారు. సుభాష్ బాబు ని లయన్స్ జిల్లా,హేలాపురి లయన్స్ క్లబ్ తరపున వివిధ లయన్స్ క్లబ్బుల తరపున వారిని ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేయించి అభినందనలు తెలిపారు.పి. సుభాష్ బాబు తన స్పందన తెలియచేస్తూ అంతర్జాతీయంగా పేద వర్గాల అభ్యున్నతి కోసం అందించే ప్రతీ సహాయాన్ని మన ప్రాంతానికి,మన రాష్ట్రానికి అందేలా శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అతిధులను ఎల్.వెంకటేశ్వరరావు సభకు పరిచయం చేసారు. డి.హేమసుందర్ సన్మాన గ్రహీత జీవిత విశేషాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ ఎస్.కామేశ్వరావు, జిల్లా కోశాధికారి కె. రామలింగేశ్వరావు,జోన్ చైర్మన్ కె.బి.రావు,జిల్లా నాయకులు కూర్మా శ్రీనివాస్,వి.సత్య స్వరూప్, సిహెచ్.అవినాష్ రాజ్,సిహెచ్. రామమోహనారావు,కె.పద్మావతి,డాక్టర్ డిసరస్వతి,క్లబ్ కార్యదర్శి డి.దుష్యంత్ చౌదరి,శ్రీహరి కోటి పాల్గొన్నారు.

## దసరా ఉత్సవ సేవ కమిటీ సభ్యునిగా దావు నాగరాజు



**ముదినేపల్లి, మేజర్ న్యూస్ :** విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గ ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవ సేవా కమిటీ సభ్యులుగా దావు నాగరాజు నియమితులయ్యారు. ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామానికి చెందిన దావు నాగరాజు కైకలూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. రెండవసారి ఉత్సవ కమిటీ సభ్యునిగా నియమితులైన దావు నాగరాజును ఎన్డీఏ నాయకులు అభినందించారు.

## పెనుమంత్ర ఉప సర్పంచ్ భూపతిరాజుకు ధార్మిక సేవా అవార్డు ప్రదానం



పెనుమంత్ర,మేజర్ న్యూస్ : పెనుమంత్ర గ్రామ ఉప సర్పంచ్ భూపతి రాజు శ్రీని వాసరాజు తిరుపతి ధ్యాన మహా యజ్ఞం కార్యక్రమంలో పిరమిడ్ ధ్యాన ఛానల్ ద్వారా ప్రపంచ శాంతి, సనాతనదర్మం, ఆధ్యా త్మికం, మానసికఉల్లాసం,వంటి అంశాలపై భక్తులకు అవగాహన కల్పించినందుకు గాను పిరమిడ్ మెడిటేషన్ ఛానల్ అధ్యక్షులు దాట్ల.హనుమంతరాజు చేతుల మీదుగా ధార్మిక సేవా అవార్డు, అందుకున్నారు. అవార్డుగ్రహీత శ్రీనివాసరాజును అభినందించిన మాజీ గృహనిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ. శ్రీరంగనాధ రాజు,ఎంపీపీ కర్రి.వెంకట నారాయణరెడ్డి(వాసు),పోడూరు జడ్పీటీసీ సభ్యులు,గుంటూరి .పెద్దిరాజు, పెనుమంత్ర జడ్పిటిసి సభ్యురాలుకర్రి.గౌరి సుభాషిణి వేణు బాబు, తదితరులు అభినందించారు.

## నేడు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటన



**నరసాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు ముత్యాలపల్లి గ్రామంలోని బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుంటారని, అనంతరం పేరుపాలెం శివాలయంను దర్శించుకుంటారన్నారు.పి.ఎం.లంక గ్రామాన్ని సందర్శించి అక్కడ ప్రజలతో మాట్లాడతారని నాయకర్ తెలిపారు

## లారీ ఢీ కొని యువకుడు మృతి




**ఏలూరు,మేజర్ న్యూస్:** మండవల్లి మండలం ఇంగిలింపాలలంకకు చెందిన మోరు సాయి ప్రకాష్ (24) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడు ద్విచక్ర వాహనం పై ఇంటి నుండి విజయవాడ వెళ్తున్నాడు.కలపర్రుటోల్ ప్లాజా సమీపానికి వచ్చేసరికి తణుకు నుండి చాట్రాయి వెళ్తున్న లారీ వెనుకగా వచ్చి అతని ఢీ కొట్టింది. ఈ ఘటనలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.

# ఇళ్ల పట్టాలు ఇస్తే కేసు ఉపసంహరణ



**– విలేకర్ల సమావేశంలో సర్పంచ్ ముంగర రామకృష్ణ వెల్లడి**

**కైకలూరు,మేజర్ న్యూస్** : మండలంలోని నత్తగుల్లపాడు గ్రామంలో 42 మందికి ఇళ్ల స్థలాలు ఇస్తే తాను చెరువు మీద వేసిన కేసును విత్ డ్రా చేసుకుంటానని ఆ గ్రామ సర్పంచ్ ముంగర రామకృష్ణరాజు తెలిపారు. మంగళవారం కైకలూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో నత్తగుల్లపాడు సర్పంచ్ భార్య పిల్లలతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 నుండి గ్రామంలో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు పోరాటం చేస్తున్నానని,ఆ కోపంతో గ్రామంలోని కొంతమంది ఇళ్లస్థలాల మీద కేసు వేశారన్నారు. అందుకని తాను కూడా గ్రామంలోని చెరువు మీద కేసు వేయడం జరిగిందన్నారు. దీనివల్ల గ్రామంలో శాంతిభద్రతలు శృతి మించిపోయాయన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, వడ్డీ కార్పొరేషన్ చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మి, టిడిపి నేత భలే యేసు రాజు, వైసిపి నేత సంజీవ్ కుమార్లకు విన్నవించానని వాళ్లందరూ వచ్చి మా సమస్యను పరిష్కరిస్తామని మాట ఇచ్చారని తెలిపారు. పరిష్కరించే లోపే నబిగారి కృష్ణానంద రావు, కొండలు అనే వ్యక్తులు సోమవారం రాత్రి కొంతమంది వ్యక్తులను రెచ్చగొట్టి చర్చికి వెళ్లేస్తున్న తన కుటుంబం పై దారి కాశి దాడి చేయబోయారన్నారు. తాను వెంటనే పారిపోయి ఎందుకు కొడుతున్నారని అడగడంతో చెరువు మీద కేసు వేశావు కదా దానిని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని భయభ్రాంతులకు గురి చేసినట్లు పేర్కొన్నారు.ఇళ్ల స్థలాలు ఇస్తే కేసు విత్ డ్రా చేసుకుని మీ అందరితో కలిసి వెళ్దామని మాట ఇచ్చారు. దాడి చేయబోయిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ మా గ్రామ సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ కోరారు.

## వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**పాలకోడెరు,మేజర్ న్యూస్** : స్త్రీలు ఆరోగ్యవంతులుగా ఉండాలని స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ అభియాన్ క్యాంపు ను స్త్రీలు అందరు వినియోగించుకోవాలని పాలకోడేరు పిహెచ్‌సి డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్ అన్నారు మంగళవారం గొరగనముడి గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ గొట్టుముక్కల శివాజీ రాజు అధ్యక్షత నా ఈ ఉచిత వైద్య శిభిరం ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాని పురస్కరించుకుని ఈ స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజు వరకు ఈ కార్యక్రమాలు నీర్వహిస్తారని అన్నారు సర్పంచ్ శివాజీ రాజు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యాంగా ఉంటే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని అన్నారు, గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించినందుకు పాలకోడేరు వైద్య అధికారి డాక్టర్ గులాబ్ రాజకుమార్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ ఉచిత వైద్య శిబిరములో సుమారు 200 మందికి అనేక రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.లీ లాలక్ష్మి వైహ సీత బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఇంజెటి వెంకటేశ్వర్లు కుముదవల్లి సొసైటీ అధ్యక్షులు బిజెపి నాయకులు బుద్ధ రాజు బాలరామకృష్ణం రాజు రుద్ర రాజు జానకి రాజు గ్రామ కార్యదర్శి పి సరళ ఎంపిఎహ్ ఎల్ ఎమ్ నాగ మణి మ్మ ఎంపిఎహ్ ఈ వో ప్రభాకర్ వై ఎస్ ఆర్ గోపాలకృష్ణ ఏ ఎన్ ఎమ్ వేదకుమారి ఎన్ సుజాత ఆశవర్కర్లు బి శాంతకుమారి ఎమ్ ఏ ఎస్ కుమారి మరియు సిబంది గ్రామప్రజలు పాల్గొన్నారు

## నేడు జరిగే సిఎం పర్యటన జయప్రదం చేయండి

**– మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరాజు విజ్ఞప్తి**

**యలమంచిలి, మేజర్**: రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కుమార్తె వధువు శ్రీజ, వరుడు దుర్గా హరిహర సాయి పవన్ కుమార్‌ల వివాహ వేడుక ఈనెల 24వతేదీ బుధవారం జరుగుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , కూటమిరాష్ట్రనాయకులు హాజరవుతున్నారు. అభిమానులు, శ్రేయోభిలాషులంతా పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు మామిడి శెట్టి పెద్దిరాజు విజ్ఞప్తి చేశారు. పాలకొల్లు బైపాస్ రోడ్ లోని కళ్యాణ వేదిక వద్ద జరిగే వేడుకకు విశిష్ట అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి ఆశీస్సులతో జరిగే ఈ వివాహ మహోత్సవానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు,శాసనసభ్యులు, ఎంపీలు, ఇతర అతిరధు లు హాజరుకానున్నారని తెలిపారు. అత్యంత వైభవంగా జరిగే ఈ మహా వేడుకను తిలకించేందుకు ప్రజలంతా పెద్ద ఎత్తున తరలి రావాలని పెద్దిరాజు విజ్ఞప్తి చేశారు.

# రెచ్చగొట్టి దాడికి పంపినట్లు ఆరోపణలు చేయటం సరికాదు



**కైకలూరు, మేజర్ న్యూస్,** సర్పంచ్ ముంగర రామకృష్ణరాజు మీద సోమవారం రాత్రి కొంతమంది వ్యక్తులను తాము ఏదో రెచ్చగొట్టి దాడికి పంపినట్లు ఆరోపణలు చేయడం సరికాదని నత్తగుల్లపాడు గ్రామస్తులు నబిగారి కృష్ణానంద రావు, కొండలు ఖండించారు.మంగళవారం సాయంత్రం కైకలూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో గ్రామస్తులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి సర్పంచ్ తీరును వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు మా గ్రామానికి వచ్చి ఈ వివాదానికి గల కారణాలను తెలుసుకొని మా ప్రమేయం ఉంటే ఏ చర్యలు తీసుకున్న దానికి సిద్ధంగా ఉన్నామన్నారు.సర్పంచ్ ముంగర రామకృష్ణ రాజు గెలిచిన నాటి నుండి నేటి వరకు ఎవరికి అందుబాటులో ఉండేవారు కాదని, ఎప్పుడో ఒకసారి చుట్టం చూపు కింద వచ్చి గ్రామ సొమ్ము ,పంచాయతీలో వచ్చిన రూ 60 లక్షల ఆదాయాన్ని అవినీతి చేసి గద్వాల్ లో చేపల చెరువు చేసుకునేవారని ఆరోపించారు. ఇప్పుడు గ్రామస్తులు ఆ డబ్బులు అడగడంతో ఏం చేయాలో తెలియక వారిపై నిందలు వేయటం సరికాదన్నారు. గడిచిన నాలుగేళ్లలో సర్పంచ్ గ్రామంలో ఏ ఒక్క అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయలేదన్నారు. వైసిపి హయాంలో సర్పంచ్ కి చెందిన వ్యక్తులు నత్తగుల్లపాడులో అవినీతి జరిగిందని ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడంతో అప్పటి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మా గ్రామం పై కక్ష పెట్టుకున్నారన్నారు. మా గ్రామాన్ని నాశనం చేయడానికి డిఎన్ఆర్ కంకణం కట్టుకున్నారని ఆరోపించారు.

## అంబేద్కర్ యువజన సంఘం చే అవార్డు గ్రహీత దాకారపు కృష్ణకు సన్మానం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** సేవా రంగంలో రాజ్ న్యూస్ సేవాపురస్కారం అందుకున్న పూర్వ రోటరీ అసిస్టెంట్ గవర్నర్ దాకారపుకృష్ణ ను డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాంగేనగర్ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు అమృతల రంగా మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి నిస్వార్ధంగా సమాజ సేవ కొనసాగిస్తున్న దాకారపు కృష్ణ కు సేవా పురస్కారం మరింత గౌరవాన్ని పెంచిందని అన్నారు. డాంగేనగర్ పరిసరాల్లో పేదలకు గతంలో విష జ్వరాలు రాకుండా టైఫాయిడ్ వ్యాక్సిన్లు ఏర్పాటు చేయడం, రోడ్డు ప్రమాదానికి గురైన బాలికకు శాస్త్ర చికిత్స చేయడంలో చొరవ చూపడం వంటి అనేక కార్యక్రమాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు నేలపోలు ప్రభాకర్ రావు,అధ్యక్ష కార్యదర్శులు కె లక్ష్మణరావు,పఠాన్ బాజీ, ఉపాధ్యక్షులు లింగం కుంట శ్రీనివాస్, గొల్లపల్లి దావీదు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పి4 కొత్త సర్వే శిక్షణ : ఎంపీడీవో మధు చరణ్



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ : ప్రభుత్వం పి4 జీరో పావర్టీ కార్యక్రమం అమలు నేపథ్యంలో జీలుగుమిల్లి మండల పరిధిలోని గ్రామ సచివాలయ సిబ్బందికి మంగళవారం శిక్షణా కార్యక్రమం ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్ మాట్లాడుతూ కొత్త సర్వే విధానం వివరాలుబంగారు కుటుంబాలు గుర్తింపు, ప్రాధాన్యత క్రమం మార్గదర్శి-కుటుంబం మాపింగ్ జి ఎస్ డబ్ల్యూ ఎస్ యాప్ ద్వారా డేటా అప్‌డేట్ అవసరాల నమోదు చేయాలని సూచించారు. ఇంటర్వెన్షన్లు రికార్డు చేయడంవంటి అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. మండలంలో ఇప్పటికే 934 బంగారు కుటుంబాలు గుర్తించబడ్డాయని అన్నారు.

## ఆయుర్వేదంతో పెరగనున్న ఆయుష్కాలం

**– గాడ్సన్ సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పాల్ రమేష్**



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ప్రాచీన భారతీయ వైద్య వి ధ ా న మె ై న ఆయుర్వేదం ద్వారా సహజ వైద్యం లభించడమే కాకుండా మానవ ఆయుష్కాలం పెరుగుతుందని గాడ్సన్ సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు కోలేటి పాల్ రమేష్ అన్నారు.మంగళవారం ఆయుర్వేద దినోత్సవ సందర్భముగా మండల కేంద్రమైన ఆగిరిపల్లి తహసీల్దార్ కార్యాలయము, మండల పోలీస్ స్టేషన్,స్థానిక ఆయుర్వేద ఆసుపత్రి ఆవరణములలో పలు హెర్బల్ మొక్కలను నాటారు. ఈ సందర్బంగా తహసీల్దార్ పిఎన్వి ప్రసాద్ మాట్లాడుతూ ఆయుర్వేదమొక్కల పెంపకంతో గృహ వైద్యం సాధ్యమవుతుందన్నారు.

ఈకార్యక్రమంలో ఏఎస్ఐ టినాయక్,డిప్యూటీ తహసిల్దార్ డిపవన్ కుమార్,పలువురు ఆషా వర్కర్లు, మహిళా సంఘాలప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపూడిలో భూముల అన్యాక్రాంతం పై సీఎం స్పందించాలి

- పాలనను గాలికి వదిలేసిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్
- మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం పట్టణ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాజీ డిప్యూటీ సీఎం,మాజీ దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఇటీవల విజయవాడ గొల్లపూడిలో భూములు అన్యాక్రాంతం జరుగుతున్న అంశాలపై తీవ్రంగా స్పందించారు. పార్లమెంట్ సభ్యుడు కేశినేని చిన్ని ఇతర నేతలు దేవాలయ హుండీకి చెందవలసిన కానుకలు ఇతర కార్యక్రమాలకి ఖర్చు చేస్తున్నారని అది హిందూ సమాజానికి మంచిది కాదని తెలియజేశారు. ఏదైనా సమస్యను లేవనెత్తితే దానికి డైవర్షన్ పాలిటిక్స్ తీసుకు వస్తున్నారని ప్రతి ఏటా కోట్లాది రూపాయల వ్యయంతో విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి పూజారి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామని అందుకు భిన్నంగా అమ్మవారి ఆలయ ఆదాయానికి గండి పడే విధంగా చేస్తున్న చర్యలపై కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి స్పందించాలని కోరారు.

8 ఆగమానాలకు సంబంధించిన ముఖ్యుల ఆలోచన మేరకు సుమారు 1000 కోట్ల రూపాయలు విలువ చేసే ఈ స్థలాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చాలి కానీ స్వప్రయోజనాలతో వినియోగించరాదని సూచించారు. దేవాలయంలో ముఖ్యమైన దర్శనాలకు 500 రూపాయలు 300 రూపాయలు 100 రూపాయలు రుసుముగా ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వాటన్నిటిని ఈ కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. దేవాలయానికి వచ్చే ఆదాయాన్ని అధినేత చంద్రబాబు లోకేష్‌లు వెనక ఉండి నడిపిస్తున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ సినిమా ప్రమోషన్ లంటూ పాలనను గాలికి వదిలేసారని ఎద్దేవా చేశారు. ఇకనైనా కూటమి నేతలు అగ్రనేతలు కేశినేని చిన్ని చేస్తున్న భూ కబ్జా పనులను నిలిపివేయాలని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశం లో ముప్పిడి సంపత్, జొన్నలు అన్నవరం, సిర్రపు శాంత కుమార్, కనుపూరి ఉదయ్, భాస్కర్, పాలూరి శివ, మస్తాన్ వలి పాల్గొన్నారు.

# వేగవంతంగా జాతీయ రహదారుల భూసేకరణ

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణ వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులు, జాతీయ రహదారులకు చెందిన అధికారులతో ఎన్ .హెచ్. 165, గ్రీన్ ఫీల్డ్ హై వే , జీలుగుమిల్లి– పట్టిసీమ,అమరావతి ఓఆర్ ఆర్,పెదన–లక్ష్మీపురం 216–హెచ్ రహదారి,పట్టిసీమ–గూటాల రహదారుల భూసేకరణ, నిర్మాణ పనులపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి కోర్టులలో ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. పామర్రు–ఆకివీడు ఎన్ .హెచ్. 165 జాతీయ రహదారిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి భూసేకరణకి సంబంధించి కోర్ట్ లో కేసు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని,గ్రీన్ ఫీల్డ్ హైవేలో తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి, జీలుగుమిల్లి– పట్టిసీమ భూసేకరణ పూర్తిచేసి రహదారినిర్మాణ కాంట్రాక్టర్‌కు అప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్‌కు సంబంధించి అగిరిపల్లి మండలంలో భూసేకరణ వేగవంతం చేయాలనీ, పెదన–లక్ష్మీపురం 216–హెచ్ భూసేకరణ కు సంబంధించి సర్వే పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని నూజివీడు సబ్ కలెక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు.



జీలుగుమిల్లి–పట్టిసీమ రహదారికి సంబంధించి జిల్లాలో భూసేకరణ పనులు పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరావు, జాతీయ రహదారి భూసేకరణ అధికారి పోతురాజు, జాతీయ రహదారుల సంస్థ ఈఈ సంజీవరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శేషగిరిరావు, జాతీయ రహదారి సంస్థ అధికారులు,ప్రభృతులు పాల్గొన్నారు.

# 2 నుండి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలు



**ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలు. అక్టోబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓఎన్‌వి సత్యనారాయణమూర్తి తెలిపారు. రాష్ట్రంలోనే ప్రముఖ దేవాలయాల్లో ఒకటిగా ప్రఖ్యాతి గాంచిన చిన్న వెంకన్న ఆలయం నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించి తరిస్తున్నారు. భక్తులు తగ్గినట్లుగా ఆలయ దిన దినాభివృద్ధి చెందుతుంది. వైఖానస ఆగమం అనుసరించి దీక్షతో స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా రెండుసార్లు ఇక్కడ జరగటం సాంప్రదాయంగా వస్తుంది. ఈ క్రమంలోనే అక్టోబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు స్వామి వారి ఆశ్వీజ మాస కళ్యాణ మహోత్సవములు జరుగనున్నాయి. ఉత్సవాలు జరిగేదిలా అక్టోబర్ 2న ఉదయం ఏడు గంటలకు నుంచి శ్రీవారిని పెండ్లి కుమారునిగా అమ్మవారిని పెళ్లి కుమార్తె చేయడంతో ఉత్సవాలకు శ్రీకారం పదతారు. ఈ రోజు రాత్రి 7 గంటల నుంచి గజవాహనం శ్రీవారి చిరు వీధి సేవ 3న రాత్రి 7 గంటల నుంచి అంకురార్పణ, రిత్విగ్వరణ, అనంతరం బ్రహ్మోత్సవాలు దీక్షను లక్షలకు సర్వాది దేవతలను ఆహ్వానించే క్రమంలో ధ్వజారోహణం నిర్వహిస్తారు. రాత్రి 8 గంటల నుంచి హంసవాహనంపై శ్రీవారివిధి సేవ 4న ఉదయం 7లో నుంచి సూర్యప్రభ వాహనంపై రాత్రి ఏడు గంటల నుంచి చంద్రప్రభ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం.

5న ఉదయం 7 గంటల నుంచి హనుమాన్ వాహనంపై శ్రీవారి తిరువీధి సేవ అ బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన ఎదుర్కోలు ఉత్సవం రాత్రి 7 గంటలకు జరుగుతుంది రాత్రి 8:30 గంటల నుంచి వెండి శేషవాహనంపై శ్రీవారి తిరువీధి సేవ. 6న రాత్రి 9 గంటల నుంచి శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉభయ దేవేరులతో వెండి గరుడవాహనంపై గ్రామోత్సవం అదే రోజు రాత్రి 7 గంటల నుంచి సింహ వాహనంపై క్షేత్ర వీధి ఊరేగుతారు. 7రాత్రి 7 గంటల నుంచి శ్రీ స్వామివారి రథోత్సవం క్షేత్ర పురవీధుల్లో నేత్రపర్వంగా జరుగనుంది. 8న ఉదయం 10:30 గంటల నుంచి చక్ర వారి అవభృదోత్సవము. ఉత్సవం మధ్యాహ్నం 3 గంటల నుంచి వేద సదస్సు. రాత్రి 7 గంటల నుంచి పూర్ణాహుతి మౌన బల్లి ద్వజావరోహణ. రాత్రి 8 గంటల నుంచి అశ్వ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం..

9న ఉదయం 9గంటలకు నుంచి చూర్ణోత్సవం వసంతోత్సవ వేడుకలు జరుగుతాయి రాత్రి 7 గంటల నుంచి ద్వాదశ కోవెల ప్రదక్షిణలు శ్రీ పుష్పయాగం పవళింపుసేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. అక్టోబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు శ్రీ స్వామివారి ఆశ్వీజ మాస తిరు కళ్యాణ మహోత్సవములు నిర్వహించు కారణంగా శ్రీ స్వామివారి నిత్యార్జిత కళ్యాణములు,ఆర్జిత సేవలు జరుపబడవు కావున భక్తులు గమనించాలని ఈఓ కోరారు.

## మా ఊర్లోకి బస్సు వచ్చి ఆరు సంవత్సరాలయింది అధ్యక్షా

- రోడ్లు వేయకుంటే ప్రజల్లోకి వెళ్లలేం
: అసెంబ్లీలో ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం/అమరావతి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రజలమన స్సలను పొందింది. కానీ తాడేపల్లిగూడెం ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఎన్నికలకు ముందు గత పాలకులు చేసిన పొరపాట్లు మేము చేయమని రహదారులు ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చామని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అసెంబ్లీలో తన బాధను వ్యక్తపరిచారు. గత ఆరు సంవత్సరాలుగా పట్టణంలోకి బస్సులు రావడంలేదని గత ప్రభుత్వ హయంలో దెబ్బతిన్న రహదారులను త్వరితగతిన శాశ్వతంగా రహదారులు ఏర్పాటు చేయాలని, గతంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు సొమ్ములు చెల్లించినట్లయితే ఈ రహదారులు వేసేందుకు కాంట్రాక్టులు ముందుకు వస్తారని తెలియజేశారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే మహిళలు, విద్యార్థులు ఉద్యోగులు సైతం వై జంక్షన్ వద్ద దిగి అర్ధరాత్రి ఇంటికి రావాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారనీ రహదారులు బాగోకపోవడంతో ప్రధాన బస్సులను బైపాసులు మీదుగానే వెళ్ళి పోతున్నాయని ప్రజల బాధలను అర్థం చేసుకోవాలని అసెంబ్లీ సాక్షిగా బొలిశెట్టి బాధను వ్యక్తపరిచారు. ఏదో రీతిన ఓ పది కోట్ల రూపాయలు రోడ్లకు శాంక్షన్ చేస్తే మరమ్మత్తులు చేయించుకుంటామని విన్నవించుకున్నారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు బొలిశెట్టి,ధర్మరాజు



**విజయవాడ/తాడేపల్లి గూడెం,మేజర్ న్యూస్ :** దేవి శరన్నవ రాత్రులు సందర్భంగా విజయవాడ కనకదుర్గ అమ్మవారిని గాయ త్రిదేవి అవతారంలో దర్శించుకున్న ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు శాసనసభ్యులు, పత్సమట్ల ధర్మరాజు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## లక్కవరంలో భారీ దొంగతనం - 20 సవర్ల బంగారం అపహరణ ?



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** మండలంలోని లక్కవరంలో మంగళవారం తెల్లవారుజామున వృద్ధులపై దాడి చేసి,కట్టివేసి, బెదిరించి బంగారాన్ని దొంగలు ఎత్తుకొని పోయిన సంఘటన జరిగింది. లక్కవరంలో నివాసం ఉంటున్న వందనపు రుక్మయ్య, లక్ష్మీ కుమారి నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి తెల్లవారుజామున దొంగలు పడ్డారు. ఇంట్లో ఉన్న నగదు, బంగారం ఆభరణాలతో పాటు విలువైన వస్తువులు దొంగలు ఎత్తుకుపోయినట్లు పోలీసులకు సమాచారం అందింది. చోరీ జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్ లను పోలీసులు పరిశీలిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న వెంటనే జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.వి సుభాష్, తడికలపూడి ఎస్సై, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. దీనిపై డిఎస్పి రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ దొంగతనం జరిగిన ఇంటిలోకి ముగ్గురు అపరిచిత వ్యక్తులు ప్రవేశించి వృద్ధులను బెదిరించి సుమారు 15 నుంచి 20 సవర్ల బంగారాన్ని దొంగిలించినట్లు సమాచారం అని తెలిపారు. క్లూస్ టీం వచ్చి సమగ్ర దర్యాప్తు చేస్తోందని,నిందితులను పట్టుకోవడానికి చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడానికి అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు.